
Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.08.20.3.1.12
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:8(1), August: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd August 2023
Publication Date:30th August 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

# తెలుగులో లఘు కవితా రూపాలు

రాఘువేంద్ర రావు,
తెలుగు ఉపన్యాసకులు,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల
కూకట్ పల్లి.

## పరిచయం

"అల్పాక్షరాలలో అనల్పార్థ రచన" పాల్కురికి సోమన. మధ్యయుగాలనాడే పాల్కురికి సోమన చెప్పిన పై మాట ఈనాటి లఘు కవిత రూపానికి అతికినట్లుగా చెల్లుతుంది. ఇప్పుడు వెలువడుతున్న లఘురూప కవితల ఉద్దేశం కూడా అల్పాక్షరాలలో అనల్పార్థ రచనయే అని గుర్తించాలి. 1970 లలో ఆధునిక తెలుగు కవిత్వం మినీ కవిత రూపాన్ని అందుకున్నది. ముందుగా వార్తాపత్రికల్లో స్పేస్ ఫిల్లింగ్ సాహిత్యంగా పరిగణించబడిన లఘు కవితారూపం ఇప్పుడు అనేక లక్షణాలతో సూటైన భావాలతో పాఠకుల మనసుల్లోకి దూసుకుపోయింది. ఎందరో ఆధునిక రచయితలు మినీ కవిత రూపాలను అందుకొని రాస్తున్నారు. కొందరు కొత్తవి సృష్టిస్తున్నారు.పద్య, గేయ, వచన కవిత మొదలైన భిన్న రూపాలలో కవిత్వం ఉన్నా దాని ప్రధాన ఉద్దేశం విశిష్టమైన భావాన్ని ప్రకటించడం.

నిన్నటి మహాకావ్యం 18 పర్వాలైతే, నేటి మహాకావ్యం 18 పేజీలే అన్నారు శ్రీశ్రీ.

ఈ ధోరణి ఇప్పుడు పూర్తిగా మారిపోయింది 18 పదాలతో ఉన్న కవిత్వమే గొప్ప కవిత్వంగా పరిగణింపబడుతోంది. "ఎన్ని గజాలు రాశాడన్నది కాదు ముఖ్యం ఎన్ని నిజాలు చెప్పాడన్నది ముఖ్యం". అని ఆరుద్ర గారు అన్నారు.

## మినీ కవిత్వం

మినీ కవిత్వానికి సంక్షిప్తత ప్రధాన లక్షణం. వ్యంగ్యం, చమత్కారం, సందేశం, కవితాశీర్షిక కలగలిసిన ప్రత్యేక రూపం మినీ కవితలు. ఇది *చిన్నవిత్తులో ఎదిగిన వటవృక్షం.* ఈ కవితల్లో ఒక పదానికి బదులు మరొక పదాన్ని వాడడం కూడా కష్టమవుతుంది. మినీ కవిత్వాన్ని బాగా ప్రచారంలోకి తెచ్చిన కవి డా.రావి రంగారావు గారు. వారు మినీ కవితా పితామహుడు అని కూడా ప్రసిద్ధి. అలిశెట్టి ప్రభాకర్ తాను రాసిన మినీ కవితలకు చిత్రాలను కూడా అందించారు. ఆచార్య భావన్, చంద్రసేన్ కే వాణి, గడియాల రాజ్యలక్ష్మి ద్వానా శాస్త్రి, వసీరా లాంటివారు అనేక మినీ కవితలను రాశారు. ఇప్పుడు తెలుగు సాహిత్యంలో 100కు పైగా మినీ కవితా సంపుటాలు వెలువడినవి. వీటిలో కొన్నింటిని గురించి పరిశీలిద్దాం.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:8(1), August: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd August 2023
Publication Date:30th August 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.08.20.3.1.12
www.ijmer.in

**హైకూలు**

జపాన్ దేశంలో జనరంజకంగా వెలువడుతున్న లఘుకవిత రూపం హైకు.ఇది తెలుగు భాషలోనికి ప్రపంచ భాషలతో పాటుగా ప్రవేశించింది. జపాన్ భాషలో ఏకవర్ణ పదాలే ఎక్కువగా ఉండటం వలన వ్యక్తీకరణలు వెసులుబాటు ఉంటుంది. తెలుగులో అలా లేదు. అయినా 17 అక్షరాల నియమాన్ని పాటిస్తూ తెలుగు కవులు హైకూలను రాయడం ప్రారంభించారు. హైకూలో క్లుప్తత ప్రధానంగా ఉండడం వల్ల బలమూ, బలహీనతా ఉన్నాయి. వీటిపట్ల జాగ్రత్తగా ఉండకపోతే ఒక వ్యాఖ్యానంగా కవిత్వ స్పర్శ లేని వచనంగా మారిపోయే ప్రమాదం ఉంది. ఒకే ఒక్క భావ చిత్రం ద్వారా సముద్రమంత భావాన్ని చెప్పగలిగితే అది మంచి హైకూ. తెలుగులో హైకూలు మూడు పాదాలుగా ఉంటాయి. గాలి నాసర రెడ్డి, తర్వాత ఇస్మాయిల్ హైకూలు రాశారు. పెన్నా రామకృష్ణ గారు రాసిన రహస్య ద్వారం తొలి హైకూ సంపుటిగా గుర్తించబడుతున్నది.

ఒక ఉదాహరణ : నీలి చీర పై - అద్దిన చెమికీలు - నక్షత్రములు- గణపతిరాజు చంద్రశేఖర రావు

**నానీలు**

నానీల సృష్టికర్త వేమన గోపిగా ప్రసిద్ధి చెందిన ఆచార్య ఎన్ గోపి గారు. నాలుగు పాదాలలో 20 నుంచి 25 అక్షరాలకు మించకుండా నానీలు నిర్మించబడాలని నియమం. నాని కవితలు మొదటి రెండు పాదాలు ఒక యూనిట్ గా తర్వాతి రెండు పదాలు ఒక యూనిట్ గా గుర్తింపబడుతుంది.

ఒక ఉదాహరణ

“మేమిప్పుడు కవిత్వం

వండుతున్నాం

పురుషుల్లారా

రిజర్వేషన్ అడక్కండి”-

కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి ,సోమేపల్లి వెంకటసుబ్బయ్య, భవానీ దేవి,శ్రీ లక్ష్మణ రావు, అడ్డూరి వెంకటరమణ లాంటివారు మినీ కవితలను అల్లుతున్నారు ఇప్పటికే వందకు పైగాసంపుటాలు రావడం జరిగింది

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:8(1), August: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd August 2023
Publication Date:30th August 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.08.20.3.1.12
www.ijmer.in

**రెక్కలు**

ఈ లఘు కవిత రూపాన్ని రూపాన్ని సృష్టించిన వారు సుగమ్ బాబు. ఈయన పైగంబరకవుల్లో ఒకరు. సుగమ్ బాబు గారు 2003లో రెక్కలు ప్రచురించారు.రెక్కలు రెండు భాగాలుగా ఉంటుంది. మొదటి నాలుగు పంక్తులు ఒక భాగం కాగా, మిగిలిన రెండు పంక్తులు మరొక భాగం. అంటే మొత్తం ఆరు పంక్తులు ఉంటాయి. సాధారణ భావాన్ని ఉదాత్త పరిధిలోనికి తీసుకువెళ్లేవి ఇవి- అని అద్దేపల్లి భావం. కేతవరపు రాజశ్రీ, రుద్రారం శ్రీనివాసరెడ్డి, మోపిదేవి రాధాకృష్ణ మరికొంతమంది రెక్కలు కవితా సంపుటాల్ని ప్రచురించారు. 2006లో సుగం బాబు రచించిన రెక్కలు కవితా సంపుటం ఆంగ్లంలోకి అనువదించబడింది

**నానీలు**

అత్యాధునిక కవితా ప్రక్రియల్లో నానీలు ఒకటి. ఈగ హనుమాన్ గారి ఆలోచన నుండి ఇది ఆవిష్కృతమైంది. నానో అంటే సూక్ష్మాతి సూక్ష్మం. కవిత్వంలో కూడా అటువంటి సూక్ష్మ రూపాన్ని రూపొందించాలని తపనతో పుట్టినదే ఈ నానీలు. నానో కవితలు నాలుగు పాదాలు ఉంటాయి. పాదం ఏకపదమై ఉంటుంది. అయినా ఏ పదము పెద్దపదంగా ఉండకూడదు.ఎందువల్లనంటే నాలుగు పాదాలు కలిపి పదునైదు అక్షరాలకు మించరాదు. ఇది రూపానిర్మాణానికి సంబంధించిన విషయం.

"సాహిత్యం - సేద్యం - నానో - విత్తనం": -పెరుగు రామకృష్ణ

**తంకాలు**

తంకాలను తెలుగువారికి పరిచయం చేసిన వారు డాక్టర్ ఎస్ సంజీవదేవ్. "ముత్యంలోని లావణ్యత, పగడంలోని అనురక్తి, పుష్యరాగం లోని పవిత్రత, నీలంలోని విశాలత, వజ్రంలోని కాంతి కలగలుపు స్వరూపమే తంక"అని మాధవి సనారా గారు అన్నారు. ఈ తంకాలను శబ్ద రూప చిత్రాలుగా భావించవచ్చు. వీటిలో ఐదు పాదాలు ఉంటాయి. వీటిని కవిత చిత్రాలని చెప్పవచ్చు.

"మకరందాన్ని - రోజు తాగుతుండేది - సీతాకోకేనా- నిత్యం నేను తాగుతా- పుస్తక పుష్పాలనుండి"

--- మాధవి సమారా

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:8(1), August: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd August 2023
Publication Date:30th August 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.08.20.3.1.12
www.ijmer.in

**మామీలు**

దీనిని హైకూ ప్రక్రియకు ప్రత్యామ్నాయంగా రూపొందించినట్లు మామీల సృష్టికర్త శ్రీ బొగ్గవరపు రాధాకృష్ణమూర్తి అన్నారు. మూడు పాదాలలో సాగి ఈ కవితలో కవి త్రివిక్రమ స్వరూపమైన భావాన్ని వెల్లడించవచ్చు.

"అన్నీ యూస్ అండ్ త్రో- అమ్మానాన్నలతో - సహా ఆధునిక కాలం మరి"

'భావాలతోరణాలు' అనే పేరుతో దామెర్ల గీత గారు 108 అన్యులతో ఒక సంపుటిని వివరించారు ఈ ప్రక్రియలో చాలామంది కవితలు రచించారు.

**మిర్చీలు**

మినీ కవితలు నానీలు లాంటి ధోరణిలోనే బత్తుల అప్పారావు గారు మిర్చిలు సృష్టించారు. ఇవి ఏకవాక్యతలు. వీరు మనుషులపై మిర్చీలు అనే పేరుతో ఒక పుస్తకాన్ని వెలువరించారు. దీనికి నియమం ఏక వాక్యం

"కొందరి ది కుక్క విశ్వాసం - కొందరిది నక్క వినయం"

**కిరణాలు**

రావి రంగారావు గారు రూపొందించిన లఘు కవితా ప్రక్రియ కిరణాలు. 2019లో ప్రభా రవి అనే పేరుతో ఒక సంపుటిని ప్రచురించారు. ఇందులో నాలుగు పాదాలు ఉంటాయి. ఏ పాదమైన మూడు పదాలకు మించకుండా ఉండాలని నియమం.

"మన లోపల వెలుగునీడల యుద్ధం ఎప్పటికీ ముగియదు అదే జీవితం".

**అబాబీలు**

ముస్లిం మైనారిటీ వాద కవుల్లో ప్రసిద్ధి చెందిన షేక్ కరీముద్దీన్ సృష్టించిన నూతన కవితా ప్రక్రియ అబాబీలు. వీరు వెలువరించిన అబాబీల సంపుటి 'బదర్'. ముస్లింల నడవడికకు పంచ సూత్రాలు ఉన్నట్లే అబాబీలకు ఐదుపంక్తులు ఉంటాయి. లౌకిక విలువలకు ఊపిరి లోదడమే తన సాహిత్య లక్ష్యంగా కరీముల్లా చెప్పారు. ఇవి కేవలం ముస్లింల కోసం మాత్రమే కాక సమస్త పీడితుల పక్షాన నిలబడతాయి అని కరీముల్లా గారు అన్నారు.

"జిహాద్ అంటే - జిందగీ చిదిమెయ్యడమని ఎవరన్నారు - మొక్కకి నీళ్లు పోయడము జిహాదే"

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:8(1), August: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd August 2023
Publication Date:30th August 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.08.20.3.1.12
www.ijmer.in

**ముక్కాణీలు**

ప్రాచీన పద్య రూపాన్ని ఆధునిక వచన కవిత్వాన్ని కలిపి రూపొందించినది. ముక్కాణీల సృష్టికర్త సాగర్ శ్రీ రామ కవచం గారు.

ముక్కాణీలో నాలుగేసి పాదాలతో నడిచే మూడు వచన పద్యాలు ఉంటాయి. ప్రతి వచన పద్యంలో మూడు పాదాల తర్వాత విరామం ఉంటుంది. నాలుగో పాదం, పై మూడు పాదాలతో సంభాషిస్తుంది.

**వ్యంజకాలు**

వ్యంజకాల సృష్టికర్త శ్రీ పొత్తూరి సుబ్బారావు గారు. నాలుగు పాదాల లఘు కవిత రూపం ఈ వ్యంజకాలు. మొదటి రెండు పాదాలలో కనబడే ఒక వాస్తవిక విషయం యొక్క రెండో పార్శ్వాన్ని, దాని అసలు అంతరార్థాన్ని వ్యంగ్యంగా అభివ్యక్తం చేయడం చివరి రెండు పాదాలలో కనబడుతుంది. పాజిటివ్, నెగిటివ్ రెండు కలిస్తేనే విద్యుత్తు పుడుతుంది. అలాంటి వెలిగే బల్బే వ్యంజకం. వ్యంజకాలు నివురును ఊది నిప్పును చూపగలవు. పొడిబారిన అంశాల వెనుక ఉన్న తడిని స్పర్శించగలవి.

"అతను గొప్ప పేరున్న సంస్థ నుండి రచయితగా అత్యుత్తమ పురస్కారాన్ని అందుకున్నాడు

అతనిది ఒక్క రచన,పత్రికల్లో రాకపోయినా

అధిక మొత్తంలో విరాళాలను అందించాడు కాబట్టి"

**ముక్కాలు**

ముక్కాలు అంటే మూడు పాదాలు. పూర్ణ చందు గారి నుండి వారి భావన నుండి పుట్టిన కవితా ప్రక్రియ ముక్కాలు. ఇది మూడు పాదాలలో నిర్మితమై ఉంటుంది. ముక్కాలు కవితకు శీర్షిక ప్రాణప్రదంగా ఉంటుంది.

నిరాశ

"బావి ఉంది బక్కెట్టూ ఉంది

తోడేందుకు తాడు ఉంది

జీవిత వైతరణి లో జలమే నిండుకుంది"

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.08.20.3.1.12
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:8(1), August: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd August 2023
Publication Date:30th August 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

**రవ్వలు**

ఆధునిక కవిత్వంలో రూపుదిద్దుకున్న అనేక లఘు కవిత రూపంలో రవ్వలు ఒకటి దీని సృష్టికర్త విశ్వేశ్వర వామన భూపతి రాజు ఇది నాలుగు పంక్తులుగా ఉంటుంది. మొదటి మూడు పాదాల్లో చెప్పిన విషయాన్ని, కొంచెం ఎడంగా ఉన్న నాలుగో పాదం నిర్దేశిస్తుంది నిర్ణయిస్తుంది. పొందుపరుస్తుంది ఇందులో పదాల అక్షరాల నియమం లేదు. మొదటి మూడు పాదాల భావాంశం నాలుగో పాదంలో సమగ్రమై రవ్వలా మెరుస్తుంది. నాలుగో పాదమే రవ్వకు ఆయువుపట్టు. ఇది నానీలుగా అనిపించినా ఆలోచనలో అమరికలో భిన్నమైనది.

అద్దకాలు తుడిచేస్తే - రంగు వెలిసిన ముఖం - అసలు రంగు బయటపడింది

**మొగ్గలు**

మొగ్గలు సృష్టికర్త భీంపల్లి శ్రీకాంత్ గారు. వీరు పాలమూరుకు చెందిన సాహితీవేత్త. మొగ్గలు మూడు పాదాల లఘు కవితా ప్రక్రియ మొదటి రెండు పాదాలు మూడవ పాదం చే సమర్థింప బడతాయి.

**కూనలమ్మ పదాలు**

కూనలమ్మ పదాల ప్రారంభకులు ఆరుద్ర గారు. ఇందులో ఉండేవి నాలుగు చిన్న పాదాలు. చివరి పాదం మకుటం. మూడు పాదాల్లో అంత్యప్రాస ఉంటుంది. ప్రతిపాదంలోనూ అయిదేసి మాత్రలు ఉండాలి

"ఆస్తిపాస్తుల కన్న

ఆకర్షణల కన్న

మంచి నడవడి మిన్న

ఓ కూనలమ్మా"

**కోకిలమ్మ పదాలు**

ఆరుద్ర కూనలమ్మ పదాల ప్రభావంతో వచ్చినవే కోకిలమ్మ పదాలు. వీటిని రాసిన ప్రముఖులలో అదృష్ట దీపక్ గారు ఒకరు.ఇది కూనలమ్మ పదాల వలెనే ఉంటుంది. మూడు పాదాల తర్వాత ఒక కోకిలమ్మా! అనే మకుటంతో ఈ పదాలు సాగుతాయి.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:8(1), August: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd August 2023
Publication Date:30th August 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.08.20.3.1.12
www.ijmer.in

"అమెరికన్ డాలర్లు

వేటాడు జాలర్లు

గ్రీన్ కార్డు హోల్డర్లు

ఓ కోకిలమ్మా!"

**ఉపసంహారం**

కవి సామాజిక జీవి. సమాజంలోని సంఘటనలకు స్పందిస్తూ ఉంటాడు. ఆ స్పందనను అక్షర రూపంలో వ్యక్తీకరిస్తాడు. ఇందులో ఒక్కొక్క కవి మార్గం ఒక్కొక్క రకంగా ఉంటుంది. కొందరు కవులు అందరూ నడిచే సాధారణ మార్గంలో నడుస్తుంటే మరికొందరు ప్రత్యేకమైన మార్గాన్ని నిర్మించుకుంటారు. అది మరికొందరికి స్ఫూర్తినిస్తుంది. సారం ఒకటే కవిత్వంలో ఎన్ని భిన్న రూపాలు ఉన్నా కవుల ఉద్దేశం సమాజంలోని అసమానతలను ఖండించి అవగాహనను పెంపొందించడమే. గత కొంతకాలంగా తెలుగు కవితా స్వరూపం, కవితా రంగం అనేకమార్పులని పొందుతూ ఉన్నది. యువకవులు చాలామంది ఉత్తమ కవిత్వాన్ని సృష్టిస్తూ ఉన్నారు. తెలుగు సాహిత్యానికి ఇదొక శుభ సూచిక. గత రెండు దశాబ్దాలుగా మినీ కవితలతో పాటు లఘు రూప ప్రక్రియను రాసిన హైకూలు, హైకూనలు, నానీలు, రెక్కలు, మామీలు, టుమ్రీలు ఇలా చాలా ప్రక్రియలు వచ్చిన నానీలు, హైకూలు, రెక్కలు మాత్రం నిలిచాయి. హైకూ విదేశీ ప్రక్రియ కాగా మిగతావన్నీ దేశీయ ప్రక్రియలే.

**ఉపయుక్త గ్రంథ సూచి**

1.ఆధునిక తెలుగు కవిత్వంలో లఘు కవితా రూపాలు - సబ్బని లక్ష్మీనారాయణ

2. తెలుగులో మినీ కవిత్వం - డా.తిరుమల శ్రీనివాసాచార్య

3.ఆధునిక తెలుగు కవిత్వంలో కొత్త ప్రక్రియలు - పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయము